యశోదమ్మకు నివాళులర్పించిన మాజీఎమ్మెల్యే

యశోదమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్, సెప్టెంబర్ 15 : మండలంలోని నిడుగుర్తి మాజీసర్పంచ్ యశోదమ్మ(73) గుండెపోటుతో శనివారం మృతి చెందింది. ఆదివారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని ప్రకటించారు. పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత రాజుల ఆశిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ సభ్యులు సూర్యప్రకాశ్‌రెడ్డి, అరవింద్‌కుమార్, అశోక్‌కుమార్‌గౌడ్, మణెమ్మ, జనార్దన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

- కన్నీళ్లు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, సెప్టెంబర్15 : బీఆర్ఎస్ కార్యకర్త, పట్టణ పరిధిలోని రాందాస్ తండాకు చెందిన లక్ష్మణ్ తండ్రి రాములునాయక్ శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విషయం తెలుసుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రాకతో ఒక్కసారిగా దుఃఖం ఆపుకోలేక విలపించారు. దీంతో ఆల సైతం కన్నీళ్లు పెట్టుకొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ బాలకోటి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

విశ్వేశ్వర్యయ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

దేవరకద్ర, సెప్టెంబర్ 15 : దేశభవిష్యత్ ఇంజినీరింగ్ విద్యార్థులపైనే ఉందని కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామ సమీపంలోని స్విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకొని ఇంజినీర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పురస్కారాలు అందజేస్తున్న ఎంపీ అరుణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం/మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 15 : మహబూబ్‌నగర్ ఏనుగొండ కమ్యూనిటీహాల్‌లో సగర (ఉప్పర)సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆశించిన స్థాయిలో ఎదగాలంటే కష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం చీఫ్ అడ్వైజర్ ఆంజనేయులు, రాష్ట్రఉపాధ్యక్షుడు బుడ్డన్న, జిల్లా అధ్యక్షుడు ప్రణిల్‌చంద ర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్, రిటైర్డ్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్‌సాగర్, నర్సింహసాగర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

మద్దతు తెలుపుతున్న కార్మిక సంఘాల సభ్యులు

మహ్మదాబాద్, సెప్టెంబర్ 15 : పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం మూడో రోజుకు చేరింది. వీరికి అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి పాలమూరుజిల్లా అధ్యక్షుడు కృష్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్, వేణుగౌడ్, రంగయ్య, మన్సూర్, శివ రాములు, వెంకటయ్య, రాములు, కిష్టయ్య, రఘు, వెంకటయ్య, సత్యమ్మ, సంజమ్మ, నాగమణి, వెంకటమ్మ, భీమమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిసెట్ స్టేట్ ర్యాంకర్‌కు సన్మానం

వేణుయాదవ్‌ను సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

మహ్మదాబాద్, సెప్టెంబర్ 15 : తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అగ్రిసెట్ ప్రవేశ పరీక్షలో దేశాయిపల్లి గ్రామానికి చెందిన వేణు యాదవ్ స్టేట్ మొదటి ర్యాంక్ రావండతో ఆదివారం రాష్ట్ర బీసీ సంఘం నాయకులు వేణుయాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పూర్ల వెంకటయ్య యాదవ్, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు మన్నె బస్వరాజ్‌యాదవ్, మండల నాయకులు కేఎం నారాయణ, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

ఏచూరికి నివాళులర్పిస్తున్న కార్మికులు

భూత్పూర్, సెప్టెంబర్ 15 : సీతారాం ఏచూరికి సీఐటీయూ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఆదివారం మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో సీతా రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, నర్సింహ పాల్గొన్నారు.

వినాయకా.. సెలవిక

బాలానగర్, సెప్టెంబరు 15 : తొమ్మిది రోజులుగా భక్తులు పూజలందుకున్న గణనాథులు ఆదివారం గంగమ్మ ఒడికి పయనమయ్యారు. ఉమ్మడి బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వందకుపైగా గణేశ్ విగ్రహాలు ఆదివారం నిమజ్జనానికి బయలుదేరాయి. గ్రామాల్లోని యువకులు, మహిళలు, విద్యార్థులు గణేశ్ నిమజ్జనాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం గణేశుడి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. నందారం గ్రామంతోపాటు సమీప గిరిజన తండాలోని వినాయకుడి విగ్రహాల వద్ద శరత్‌చంద్రశర్మ పూజలు చేయించారు. నందారంతండాలోని లడ్డూను సేవాలాల్ భజనమండలి సభ్యులు రూ.96 వేలకు దక్కించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్సైలు తిరుపాజీ, రవి తెలిపారు.

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, సెప్టెంబర్ 15 : విఘ్నేశ్వరుడు నియోజకవర్గ ప్రజలను చల్లగా చూసుకోవాలని మాజీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి మక్తల్ పట్టణంలోని 9వ వార్డులోని ఎల్లమ్మకుంటలో యంగ్‌స్టార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వినాయకుడికి ఆదివారం రాత్రి ప్రత్యేకపూజలు చేశారు.

ముస్లిం యువకుడి అన్నదానం

మహ్మదాబాద్, సెప్టెంబర్ 15 : మండలంలోని నంచర్ల బాపూజీ యువజన సంఘం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి శనివారం రాత్రి మండపం గ్రామానికి చెందిన రసూల్‌ఖాన్ మండపం దగ్గర అన్నదానం చేశారు. కార్యక్రమంలో కేఎం నారాయణ, ఇషాబ్రహాని, భిక్షపతి, రాంచంద్రయ్య, పుల్లయ్య, ఖాజాబ్రహాని, ఖాజాపాషా, మహబుబ్‌పాషా, నరేశ్, బండారి రాజు, నరేశ్, హన్మంత్, కేశవులు పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం..

దేవరకద్ర, సెప్టెంబర్ 15 : ఆదివారం గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథులను అందంగా అలంకరించిన ట్రాక్టర్‌ల్లో ఉంచి యువకుల నృత్యాలు భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కొంతమంది గణనాథుడిని కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో, మరికొంతమంది గణనాథులను పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యదర్శి సీత్యానాయక్ పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నాగన్న బందోబస్తు నిర్వహించారు.

నంచర్లలో అన్నదానం చేస్తున్న ముస్లిం యువకులు

దేవరకద్రలో నిమజ్జనానికి తీసుకువెళ్తున్న యువకులు

గణేశ్ మండపాల వద్ద అన్నదానం

నారాయణపేటరూరల్, సెప్టెంబర్15 : నారాయణపేట మండలంలోని జాజాపూర్‌లో చౌడేశ్వరి ఆలయం గణేశ్ మండపం వద్ద, భవానీమాత వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే జెట్టిహనుమాన్ మందిరం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు గ్రామ పురవీధుల గుండా ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు.

భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 15 : అడ్డాకుల మండలకేంద్రంతో పాటు, కందూరు తదితర గ్రామాల్లో ఆదివారం వినాయక నియజ్జన మహోత్సవ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అడ్డాకుల అసెంబ్లీ కాలనీలో వినాయకుని లడ్డూ వేలం నిర్వహించారు. అందులో రూ.35లకు అడ్డాకుల చెందిన టంకరి బాలీశ్వరిబాల్‌రాం దక్కించుకున్నారు. అదేవిధంగా ఆయా మండలపాల వద్ద వినాయకుని లడ్డూ వేలం పాట పోటా పోటీగా సాగింది. భాజ భజంత్రీలు, భజనలు, బొడ్డెమ్మలు, యువకుల నృత్యాలతో వినాయకుల ఊరేగింపు నిర్వహించారు.

నవాబుపేటలో గణేశ్ నిమజ్జనం..

నవాబ్‌పేట, సెప్టెంబర్15 : మండల కేంద్రంలోని గొల్ల గేరి, కురిహిణిశెట్టి సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుల నిమజ్జనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని ఉత్సవ కమిటీ సభ్యులు గణనాథుల విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గణేశ్ విగ్రహాలను పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శివస్వామి, చిన్నయ్య, శివకుమార్, శ్రీనివాసులు, పోశయ్య, చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, శ్రీశైలం, నర్సిములు, మల్లేశ్ పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, సెప్టెంబర్ 15 : మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌కు చెందిన గణపతి నిమజ్జం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం ఆరు గంటలకు ఎద్దుల బండిపై ఊరేగిస్తూ కాషాయ కండువాలు వేసుకుని భజనలు చేస్తూ లక్ష్మీనగర్ నుంచి గ్రామ పంచాయతీ వరకు ఊరేగింపు చేస్తూ అనంతరం రాత్రి 8 గంటలకు ఎల్లమ్మకుంటలో నిమజ్జనం చేశారు. డీజేలు, రికార్డింగ్ డ్యాన్సులు లేకుండా భక్తిశ్రద్ధలతో దైవ నామస్మరణం చేస్తూ నిమజ్జనం చేస్తున్నందుకు గ్రామస్తులు మిగతా వాళ్లు ఇదే విధంగా చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

పూజలందుకుంటున్న గణపయ్యలు

కోస్గి, సెప్టెంబర్ 15 : మండల వ్యాప్తంగా గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కొన్ని గ్రామాల్లో గణపయ్యలను భారీ ఊరేగింపు మధ్య నిమజ్జనానికి తరలించారు. అంతకుముందు వినాయక మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కోస్గి మండలంలోని మిర్జాపూర్‌లో మహిళలు, చిన్నారులు, యువకులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై వినాయకుడిని నిమజ్జనం చేశారు.

దామరగిద్దలో భజనలు చేస్తూ ఎద్దుల బండిపై వినాయకుడి ఊరేగిస్తున్న దృశ్యం

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

- డీజే బాక్స్ పెడితే సీజ్ చేస్తాం
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 15 : గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి తెలిపారు. ఆదివారం ఆమెమాట్లాడుతూ సోమవారం గణేశ్ కమిటీలు, సభ్యులకు ప్రజలకు గణేశ్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించనున్నారు. శోభాయాత్రలో డీజే సౌండ్ బాక్సులు ఉ పయోగించరాదని, ఒక వేళ డీజే పెడితే సీజ్ చేయడం కా కుండా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. విద్యుత్‌తీగలను వచ్చే పోయే వాహనాలను గమనించకుంటూ యాత్రను నిర్వహించాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టే పాటలను ప్రదర్శించరాదని, బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధమని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రధానంగా గణేశ్ నిమజ్జనం మార్గాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. పూర్తిగా పోలీసుకమాండో కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయడం జరిగిందని ఈ సీసీ టీవీలు నిరంతరం పోలీసు పర్యవేక్షణలో ఉంటాయన్నారు.
ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే గొడవలు ప్రేరేపించే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



బాలానగర్‌లో గంగమ్మ ఒడికి బయలుదేరిన నందారం గణపతి

ఊట్కూర్‌లో వినాయకులను దర్శించుకుంటున్న బీఆర్ఎస్ సీనియర్ నేత రాజుల ఆశిరెడ్డి, నాయకులు

నవాబ్‌పేటలో గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

బసవేశ్వర ఆలయంలో పూజలు

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ : నారాయణపేట పట్టణంలోని బసవేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పుష్పాభిషేకం, రుద్రాభిషేకం, అష్టోత్తర నామావళి, తీర్థప్రసాద వితరణ చేసి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామి వారి ఆలయం నుంచి సుభాష్‌రోడ్, గాంధీనగర్ మీదుగా పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయవ్యవస్థాపక ధర్మకర్త బుచ్చయ్య స్వామి, మంజునాథస్వామి పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేయాలి

హన్వాడ, సెప్టెంబర్ 15 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని మునిమోక్షంలో సీపీఎం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలు, కార్మికులు, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని, కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను విడదీస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, సెప్టెంబర్ 15 : నారాయణపేట పట్టణంలోని పాతగంజ్‌లో ఉన్న యశోద హాస్పిటల్‌లో ప్రతి బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు స్త్రీ వైద్య నిపుణురాలు ప్రీతిరెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. అన్నిరకాల గర్భాశయ వ్యాధులకు వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భగీరథ ఎగిసి..

హన్వాడ, సెప్టెంబర్ 15 : మండలంలోని కొత్తపేట, టంకర గ్రామాల మధ్యలోని వెంకటమ్మకుంట తండా దగ్గర మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో నీళ్లు పైకి ఎగిసిపడుతున్నాయి. రెండు రోజుల కిందటే పైపులైన్‌కు మరమ్మతులు నిర్వహించినా మళ్లీ లీకేజీ కావడంతో నీళు ఎగిసి పడుతున్నాయి. పైప్‌లైన్ లీకేజీ వల్ల కొత్తపేట, టంకర, పెద్దదర్పల్లి, గుడ్డిమల్కాపూరం, బు ద్ధారం, రాంనాయక్ తండాతోపాటు పలు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మిషన్ భగీరథ లీకేజీతో పైకి ఎగిసిపడుతున్న నీళ్లు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

ప్రదర్శన తిలకిస్తున్న ముఖ్యఅతిథులు

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 15 : సృజనను వెలికితీసేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సరస్వతీ విద్యాపీఠం విభాగ్ ఉపాధ్యక్షుడు మద్దిఅనంతరెడ్డి అన్నారు. పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో విభాగ్ స్థాయి(ఉమ్మడి పాలమూరు) గణిత విజ్ఞాన సంస్కృతి మేళా ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు సైన్స్, గణిత ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులు ఈనెల 25, 26, 27 తేదీల్లో బీహెచ్ఈఎల్ సంగారెడ్డిలో జరిగే ప్రాంత స్థాయి (రాష్ట్రస్థాయి) విజ్ఞాన మేళాలో పాల్గొని మంచిపేరు తీసుకురావలని కోరారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సరస్వతీ విద్యాపీఠం జిల్లాగౌరవ అధ్యక్షుడు రతంగపాండురెడ్డి, విభాగ్ కార్యదర్శి ఎల్లప్ప, జిల్లా అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి సీతారాములు, ప్రధానోపాధ్యాయుడు దత్తూచౌదరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డు రావడం ఆనందంగా ఉంది

మక్తల్, సెప్టెంబర్ 15 : లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320ఎ ద్వారా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని మక్తల్ పట్టణానికి చెందిన కుమార్‌విభీషణ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు హైదరాబాద్ నాగోల్‌లో ఉన్న పీవీఆర్ కన్వెన్షన్‌హాల్లో ఆచార్యదేవోభవ కార్యక్రమం ద్వారా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ కోటేశ్వరరావు, వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి, రీజినల్‌ఛైర్మన్ శ్రీనివాస్ తిప్పా, జోన్ ఛైర్మన్ శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

19న వేలం పాట

మక్తల్, సెప్టెంబర్ 15 : మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయం దక్షిణ భాగంలో ఉన్న దుకాణ సముదాయానికి ఈనెల 19న బహిరంగ వేలంపాట ఉంటుందని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్యామ్‌సుందర్ ఆచారి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి దక్షిణ భాగంలో ఉన్నటువంటి షాప్‌నెంబర్ 1 నుంచి 11 వరకు, సంగంబండ రోడ్డులో ఉన్న షాప్‌నెంబర్5కు వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే వారు 19తేదీ ఉదయం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో రూ.లక్ష డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు. వేలంలోషాపులో దక్కించుకున్న వారికి తేదీ 01. 10. 2024 నుంచి 30.09.2027 వరకు షాప్‌లో కిరాయి నడుపుకోవచ్చని సూచించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కృష్ణ, సెప్టెంబర్ 15 : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం అర్ధరాత్రి హిందూపూర్ పరిధిలో టైరోడ్ సమీపంలో చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం.. కృష్ణ గ్రామ నివాసి అయిన సంగప్ప(42) కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా శక్తినగర్‌లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఉద్యోగరీత్యా అక్కడే నివాసముండేవారు. పనిమీద సొంత గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం

దామరగిద్ద, సెప్టెంబర్ 15 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 1986-87, 1994-95 బ్యాచ్‌లకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో, సంజయ్ ఫామ్ హౌస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు నిర్వహించారు. 1986-87 పది పూర్వ విద్యార్థులు దాదాపు 37 ఏండ్ల తర్వాత కలుసుకొని ఒకరి బాగోగులు ఒకరు తెలుసుకొని పాఠశాల జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు తులసి వెంకటేశ్, కోయిల్‌కొండ బసిరెడ్డి మాట్లాడుతూ దాదాపు 30ఏండ్ల తర్వాత ఉపాధ్యాయులను గుర్తుపెట్టుకొని పిలిచి సన్మానం చేయడం చాలాసంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశ్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సుదర్శన్, ఎంఎస్ వాసు, భీంసప్ప, ఉమేశ్ పట్వారి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 15 : పాలమూరులో రిషి విద్యాలయ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 పదో తరగతి చదివిన వారు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల అనంతరం కలుసుకున్న వారు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అనిల్, శ్రీను, బాలకృష్ణ, ప్రవీణ్, సౌమిత్రి, ప్రత్యూష, మహేశ్వరీ, పాండు పాల్గొన్నారు.

దామరగిద్దలో 1986-87 పది పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

దామరగిద్దలో 1994-95 పది పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

పాలమూరులో రిషి విద్యాలయ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు